# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in   ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం   తెలుగు దిన పత్రిక

సంపుటి : 02  సంచిక : 174 గుంటూరు, గురువారం  05- 03 - 2026   పేజిలు : 4   వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


క్రైమ్ కౌంటర్  దినపత్రిక. ఆధ్వర్యంలో

# చలివేంద్రం ప్రారంభం.




వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో దారి పొడవున ప్రయాణించే బాటసారులకు. దాహార్తిని తీర్చే టందుకు ఉమ్మడి రాష్ట్రాల క్రైమ్ కౌంటర్ దినపత్రిక సి ఈ ఓ అండ్ ఎడిటర్ . ప్రముఖ పారిశ్రామికవేత్త కటికల వరప్రసాద్ .ఆధ్వర్యంలో మంగళవారం . మార్చి.3.2026. రోజున సత్తనపల్లి పట్టణము నరసరావుపేట రోడ్డులోని పరివర్తన ఎదురుగా ఉన్న క్రైమ్ కౌంటర్ దినపత్రిక కార్యాలయం దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేశారు.

చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా. ఎం ఈ ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు .గరికపాటి హిట్లర్ హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గరికపాటి హిట్లర్ మాట్లాడుతూ ఎండలు తీవ్రత దృష్ట్యా దాహముతో ఇబ్బంది పడే వాళ్లకు ముఖ్యంగా. వృద్ధులకు. మహిళలకు. బాటసారులకు .యాచకులకు. ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు త్రాగు నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి. పల్నాటి ప్రాంతంలో మొట్టమొదటి చలివేంద్రం కావడం గొప్ప విశేషమని ఆయన అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన క్రైమ్ కౌంటర్ దినపత్రిక అధినేత కె.వి. ప్రసాదు ను అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటి గొప్ప సేవా కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేయాలని కొనియాడారు. ఎం ఈ ఎఫ్ సభ్యులు మాట్లాడుతూ. ఎండాకాలంలో చలివేంద్రం అనేది ప్రజలకు దాహార్తిని తీరుస్తుందని ఇంత పెద్ద సేవ కార్యక్రమము చేపట్టిన కె.వి ప్రసాద్ గొప్ప మహనీయులని కొనియాడారు. సామాన్య కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదుగుతూ మానవసేవే మాధవసేవ అని సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ. ప్రజా క్షేమమే అంతిమ లక్ష్యమని. ప్రజలపై జరుగుతున్న దాడులను. వివేక్షతను అరికట్టడానికి క్రైమ్ కౌంటర్ అనే దినపత్రికను స్థాపించి. భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరులకు సమ న్యాయం జరగాలని. వాళ్ల పక్షాన నిలబడి. పత్రిక ద్వారా చైతన్యం తీసుకొని రావడం గొప్ప విషయము అని అన్నారు. ఈ చలివేంద్రం ద్వారా ఎంతో మందికి దాహార్తి తీరుతుందని. వాళ్ల దీవెనలతో క్రైమ్ కౌంటర్ దినపత్రిక .యజమాన్యం అంచలంచలుగా ఎదుగుతారని ఈ సందర్భముగా తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎం ఈ ఎఫ్ సభ్యులు అందరికీ కె.వి.ప్రసాద్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమము లో క్రైమ్ కౌంటర్ దినపత్రిక. విలేకరులు. మిత్రులు. బంధువులు. అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.











# ప్రభుత్వ భూముల్లో అనధికారికంగా అక్రమ కట్టడాలు చోద్యం చూస్తున్న అధికారులు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ :కొలిమిగుండ్ల** ప్రభుత్వ భూముల్లో అధికారికంగా అక్రమ కట్టడాలు కడుతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న కొలిమిగుండ్ల మండల అధికారులు ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ప్రజల ఆవేదన కొలిమిగుండ్ల మండల ఎమ్మార్వో ఆఫీస్ కూత వేటు దూరంలోని ఇటిక్యాల గ్రామం పాలకేంద్రం సమీపంలో గల112ఏ ౘ112బి ప్రభుత్వ స్థలంలో ఎటువంటి పట్టాలు లేకపోయినా అనధికారికంగా అక్రమ కట్టడాలు కడుతూ ఒక్కొక్కరు దాదాపుగా ప్రభుత్వ స్థలాలను 30 సెంట్లు 40 సర్వే సెంట్లు సర్వే నెంబర్లలో ఆక్రమించుకొని ఐదారు ఇల్లు కడుతున్నారని ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకోపోగా వారికి ప్రోత్సాహం అందిస్తున్నారని ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు లేని నిరుపేదలకు సెంటు స్థలం కూడా లేకుండా ఇలా అక్రమంగా దౌర్జన్యంగా ఆక్రమించుకుని అధికారికంగా అక్రమ కట్టడాలు కడుతున్న అధికారులు స్పందించకుండా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఇకనైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి అనధికారికంగా అక్రమ కట్టడాలు కడుతున్న వారిపై చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలను ఆపి లేని నిరుపేద ప్రజలకు పట్టాలు పంపిణీ చేయాలని బుధవారం ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను కోరారు

## ఛీ ఛీ.. చదువుల ప్రాంగణంలో ఇవేం పాడు పనులు



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** కొరిశపాడులోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మందుబాబుల ఆగడాలకు హద్దే లేకుండా పోయింది. చదువుల తల్లికి నిలయమైన పాఠశాల ప్రాంగణంలో కొంతమంది ముందు బాబులు రాత్రి వేళల్లో మద్యం సేవించి కాలేజి సీసాలను అక్కడే పడేస్తున్నారు. ప్రాథమిక పాఠశాల వెనక అంగన్వాడి కేంద్రం కూడా ఉండటంతో బాల్యంలో ఇప్పుడిప్పుడే చదువులో అడుగులు వేస్తున్న చిన్నారులకు ఆవరణంలో ఖాళీ ముందు సీసాలు కనిపించడంతో తెలియక వాటిని ముట్టుకునే అవకాశం ఉ ందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మందుబాబుల తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరస్వతి నిలయం ప్రాంగణంలో ఇలాంటి నీచమైన పనులు ఏమిటి అంటూ గ్రామస్తులు ధజమెత్తుతున్నారు. సంబంధిత అధికారులు నిఘా పెట్టి ముందు బాబులు పై తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

## వైసీపీ ప్రభుత్వ తీరుతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది



**అమరావతి, మార్చి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలోని ఐటీ కంపెనీలపై గత వైసీపీ ప్రభుత్వం యుద్ధం చేసిందని.. అందువల్ల ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. 2014 – 19 మధ్య ఏపీకి వచ్చిన కంపెనీలు వెనక్కి వెళ్లి పోయాయన్నారు. బుధవారం అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఫార్చ్యూన్ 500లోని ఒక కంపెనీని విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తే.. వారిని సైతం వెళ్లగొట్టిందంటూ వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.టెర్రరిజం మాదిరిగా వ్యవహరించి కంపెనీలను పంపించారంటూ ఆ పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. తాము మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. సదరు కంపెనీలతో మాట్లాడితే గత అనుభవాలను చెప్పి.. వారు ఆందోళన వెలిబుచ్చారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో వారిని ఒప్పించి కంపెనీలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. 8 రకాల పాలసీలు తీసుకు వచ్చి కంపెనీలకు మార్గం సుగమం చేశామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.సభలో లేకుండా బయట ఏదేదో ఆరోపణలు చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా లోకేశ్ ఎండగట్టారు. నానో కంపెనీ ఏర్పాటుపై పశ్చిమ బెంగాల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన జరిగితే.. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్న గుజరాత్‌కు ఆ సంస్థను ఆహ్వానించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రస్తావించారు. తద్వారా గుజరాత్‌లో ఆ పరిశ్రమ ఏర్పాటైందన్నారు. దీంతో గుజరాత్‌లో ఆ సంస్థ ఆర్థిక కార్యకలాపాలు జోరందుకున్నాయని వివరించారు. ఇదే అంశాన్ని తాము స్ఫూర్తిగా తీసుకున్నామని పేర్కొన్నారు. వివిధ సంస్థలకు రూపాయికి భూములు ఇవ్వడంపై అనవసర ఆరోపణలు చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ తూర్పారబట్టారు.

## అక్షరాంధ్ర కేంద్రాన్ని తనిఖీ చేసిన శ్రీనివాసరావు



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** కొరిశపాడులో వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యాభ్యాసం చేస్తున్న మహిళలకు బుధవారం ప్రీ ఫైనల్ పరీక్ష నిర్వహించారు. పరీక్షా నిర్వహణ తీరును అక్షరాంధ్ర కన్వీనర్ శ్రీనివాసరావు పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15న తుది పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మహిళలకు ఐదో తరగతి సర్టిఫికెట్ అందజేస్తామని పేర్కొన్నారు. నిరక్షరాస్య మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. అద్దంకి, బల్లికురవ మండలాల్లో కూడా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఈ నిర్ణయంతో అనేక మార్పులు వచ్చాయి: సీఎం చంద్రబాబు




**అమరావతి, మార్చి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు కల్పన ఊపందుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆయా అంశాలపై బుధవారం అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా చర్చించారు. సీఎం చంద్రబాబు ఏమన్నారంటే.. 'విద్యాశాఖలో ఐటీని వినియోగిం చుకున్న అనంతరం ఏఐను సైతం వినియోగించు కుంటు న్నారు.మధ్య తరగతి, పేద వారికి యూనివర్సియల్ హెల్త్ కవరేజి తేవడంతో పాటు ప్రతి ఒక్కరికి రూ. 2. 50 లక్షల ఇన్సురెన్స్ ఎన్డీఏ ప్రభుత్వం చేసింది. పేద వారికి వైద్యం కోసం ప్రతీ ఒక్కరికి రూ. 20 లక్షల వరకూ ఖర్చు చేయడానికి సిద్ధం. పీపీపీ కింద కాలేజీల నిర్మాణం చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిలు ఏర్పాటు చేస్తాం. పీపీపీ అంటే ప్రైవేట్ కాదు.. పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ మాత్రమే. మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఉండాలి.. అందుకే దానిని మనం ప్రోత్సహిస్తాం. గత పాలనలో చాలా పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి.. బ్రాండ్ పోతే చాలా కష్టం. ఆర్బీఐ ఇటీవల ఒక పబ్లికేషన్ ఇచ్చారు. అయితే దీని ప్రకారం మన రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు తగ్గిపోయాయి. గత ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించింది.. ఒక్క డీఎస్సీ, ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగాలను కూడా కల్పించలేదు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చాం.. దాన్ని నిలబెట్టుకుంటాం. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని ఉద్యోగాలు కల్పించే కమిటీ చాలా బాగా పనిచేస్తోంది. టూరిజానికి పరిశ్రమల స్థాయి కల్పించాం. నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్క్ పెడుతున్నాం. ఎంఎస్ఎంఈలలో సుమారు 2.40 లక్షల వరకూ ఉద్యోగాలు వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,500కు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. రాష్ట్రంలో ఇప్పటి వరకు 6,28,327 మందికి ఉద్యోగాలు ఇచ్చాం. 20 నెలల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు ఒకే మాటగా నిలబడ్డాం. ఒక రూపాయికి విశాఖలో భూమి కేటాయించాలన్నప్పుడు నేను ఆలోచించా. అయితే మొదట టీసీఎస్‌కు ఇచ్చాం. ఈ నిర్ణయంతో అనేక మార్పులు వచ్చాయి. గత 20 నెలల్లో అనేక కంపెనీలు విశాఖకు క్యూ కట్టాయి. ఆర్సెలర్ మిట్టల్ 69 వేల కోట్ల ఫేజ్ వన్‌ను ప్రారంభిస్తారు. అందుకు మార్చి 26న భూమి పూజ చేస్తాం. ఏప్రిల్ నెలలో విశాఖలో గూగుల్‌కు భూమి పూజ చేస్తాం. ఇకపై ఎవ్వరూ ప్రభుత్వం వద్దకు వచ్చే అవసరం లేకుండా వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. అతిథి దేవోభవ మన విధానం.... టూరిజం మా ప్రయారిటీ.

## మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు



**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) సందర్భంగా మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు మహిళలు, బాలికల రక్షణ, ఆరోగ్యం, సాధికారతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ తిరుమలశెట్టి ఝాన్సీ తెలిపారు. బుధవారం పందిళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆశా, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలకు లింగ నిర్ధారణ నిషేధం, రుతుక్రమం, పునరుత్పత్తి ఆరోగ్యం, వ్యక్తిగత పరిశు భ్రత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.సీడీపీఓ ఝాన్సీ బచావో– –బేటీ పడావో, పోక్సో, బాల్యవివాహ నిరోధక చట్టాలపై సమాచారం ఇచ్చారు. టీనేజ్ గర్భధారణ, ఆడపిల్లల నిష్పత్తి వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ని కలిసిన పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్



**క్రైం కౌంటర్ కారంపూడి** తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ని పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్. జగన్ కు పల్నాడు లో దళితులపై జరుగుతున్న దాడులు గురించి వివరించారు. పల్నాడు జిల్లాలో దళితులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపు మరింత ఉత్సాహంగా పనిచేసే విధంగా కృషిచేస్తానని తెలియజేశారు.

## మార్చి నుంచే సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు: ఏపీఎస్డీఎంఏ




**అమరావతి, మార్చి 04:** రాష్ట్రంలో రోజు రోజుకూ ఎండలు మండిపోతున్నాయి. ఉదయం నుంచే భానుడు పొగలు కక్కుతున్నాడు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ఈ ఏడాది వేసవి తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశముందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గతేడాది కంటే ఈసారి కొత్త రికార్డులు సృష్టించే అవకాశముందని ఏపీఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఏపీఎస్డీఎంఏ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచే సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముంది. మార్చి నెలలో శ్రీకాకుళం, ప్రకాశం, మార్కాపురం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, కడప జిల్లాల్లో

3లో

# నా వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్నారు...మండలిలో ఛైర్మన్ వర్సెస్ అచ్చెన్నాయుడు



**అమరావతి, మార్చి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు వాడీ వేడిగా జరుగుతున్నాయి. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి అంశంపై బుధవారం రోజున ఏపీ శాసనమండలిలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు మండిపడ్డారు. చర్చ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ క్రిస్టియన్ అని.. అందుకే ఆయనకు ఇవేవీ పట్టడం లేదని అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఇదే క్రమంలోనే శాసన మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ను ఉద్దేశించి అచ్చెన్నాయుడు..మీరూ క్రిస్టియనే అని అనడంతో... మండలి ఛైర్మన్ మోషేన్ రాజు అభ్యంతరం తెలిపారు. తన కులం గురించి మాట్లాడటం సరికాదంటూ మోషేన్ రాజు సీరియస్ అయ్యారు. ఇలా మాట్లాడటం తన వ్యక్తిత్వాన్ని కించపరచటమేనంటూ మండలి ఛైర్మన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను క్రిస్టియన్ కాదని.. హిందువునేనంటూ మోషేన్ రాజు క్లారిటీ ఇచ్చారు. మరోవైపు అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ ఎమ్మెల్సీలు మండిపడ్డారు. అచ్చెన్నాయుడు చేసిన వ్?ఖ్యలపై వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభకు అంతరాయం కలిగింది. వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న అచ్చెన్నాయుడు మరోవైపు మండలి ఛైర్మన్ మోషేన్ రాజు క్రిస్టియన్ అంటూ తాను చేసిన వ్యాఖ్యలపై అచ్చెన్నాయుడు వెనక్కుతగ్గారు. ఆయన హిందువు అనే విషయం తనకు తెలియదని.. ఛైర్మన్ స్వయంగా సభలో తాను హిందువునేని ఒప్పుకున్న నేపథ్యంలో.. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. దీనికి మండలి ఛైర్మన్ సైతం అంగీకరించారు. అచ్చెన్నాయుడు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవటంపై తాను సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. అయితే వైసీపీ సభ్యులు నినాదాలను కొనసాగించటంతో మండలిని ఐదు నిమిషాలు వాయిదా వేశారు. ఆ తర్వాత తిరిగి ప్రారంభమైనప్పటికీ.. వైసీపీ సభ్యుల నినాదాలు కొనసాగాయి. మరోవైపు చర్చ సందర్భంగా వైఎస్ జగన్‌కు వెంకటేశ్వరస్వామిపై ఏ మాత్రం నమ్మకం లేదని అచ్చెన్నాయుడు ఆరోపించారు. తిరుమల వెంకటేశ్వరస్వామిపై జగన్ ఎందుకు ఇంతలా కక్ష కట్టారో తెలియడం లేదని.. వైసీపీ వాళ్లే దీనికి సమాధానం చెప్పాలన్నారు. జగన్ క్రిస్టియన్ అన్న అచ్చెన్నాయుడు. ఈ విషయాన్ని తాము తప్పుబట్టడం లేదన్నారు. ఎవరి మతవిశ్వాసాలు వారివని అన్నారు. అయితే ప్రభుత్వం తమ చేతిలో ఉంది కదా అని..దేవుడి ప్రసాదం అపవిత్రం చేయడం ఏమిటంటూ అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

## కుప్పకూలిన రూపాయి.. డాలర్‌తో పోల్చితే రికార్డు స్థాయిలో పతనం




**ఇంటర్నెట్ డెస్క్:** ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో రూపాయి విలువ భారీగా పతనమైంది. ముడి చమురు ధరలు పెరగడంతో బుధవారం అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 67 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ దేశీయ ఈక్విటీ మార్కెట్లలో భారీ అమ్మకాలు, విదేశీ ఇన్వెస్టర్లు నిధులను ఉపసంహరించుకోవడమే భారత కరెన్సీ పతనానికి కారణమని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. రూపాయి విలువ పతనం వల్ల విదేశీ నిధులు తరలిపోయి కంపెనీల లాభాలపై తీవ్ర ప్రభావం పడుతుంది.పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో బంగారం, వెండితో పాటు డాలర్ ప్రాబల్యంతో స్టాక్ మార్కెట్లు కూడా భారీ స్థాయిలో పతనమయ్యాయి. మూడు రోజులుగా వరుస నష్టాలతో డీలాపడిన భారతీయ స్టాక్ మార్కెట్లు.. నాలుగో రోజూ తీవ్ర నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయంగా ముదురుతున్న యుద్ధ మేఘాలు దేశీయ స్టాక్ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. ఇవాళ ట్రేడింగ్‌లో దలాల్ స్ట్రీట్ చరిత్రలో నిలిచిపోయే భారీ పతనాన్ని చవిచూసింది. ఓ దశలో 1,700 పాయింట్ల మేర క్షీణించిన సెన్సెక్స్.. చివరకు కాస్త కోలుకుని 1122 పాయింట్ల నష్టంతో గట్టెక్కింది. ఉదయం 78525 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్(క్రితం రోజు ముగింపు 80,238) ఇంట్రాడేలో 78,443 కనిష్ఠ స్థాయికి చేరింది. చివరకు 79,116 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా ఓ దశలో 500 పాయింట్ల పతనాన్ని చవిచూసి.. చివరకు 385 పాయింట్ల నష్టంతో 24,480 వద్ద ముగిసింది. దీంతో ఇన్వెస్టర్ల లక్షల కోట్ల సంపద ఆవిరైంది. కొద్ది రోజుల కిందటే 91 రూపాయల మార్క్‌ను దాటిన రూపాయి విలువ.. అనతి కాలంలోనే 92ను కూడా దాటడం ఆందోళనకర అంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే అంతర్జాతీయ లావాదేవీలన్నీ డాలర్ మీదే ఆధారపడి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో రూపాయి విలువ 90ని దాటడంతో దేశ ఆర్థిక వ్యవస్థను మరింత ఒత్తిడిలోకి నెట్టే అవకాశముంది. గతంలో ఎప్పుడూ ఇంత భారీ స్థాయిలో రూపాయి విలువ పతనమవ్వలేదు. ఈ యుద్ధం మరికొన్ని రోజులపాటు ఇలాగే కొనసాగితే మార్కెట్లు మరింత కుంగిపోయే ప్రమాదం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచితూచి అడుగు వేయాలని హెచ్చరిస్తున్నారు.

## మార్చి నుంచే సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు: ఏపీఎస్డీఎంఏ

సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉంది. అలాగే కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం జిల్లాల్లో ఎక్కువ రోజులు వడగాలులు వీచవచ్చని అంచనా వేసింది.మార్చి నుంచి మే నెల వరకు శ్రీకాకుళం, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే ఎక్కువ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముంది. ఇక.. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే వీలుందని చెప్పింది.ఈ నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఏపీఎస్డీఎంఏ చర్యలు చేపడుతోందని ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. విపత్తుల నిర్వహణ సంస్థ తగు చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు ఎండ తీవ్రతపై ముందస్తుగా హెచ్చరికలు జారీ చేస్తుందని ఆయన అన్నారు. జిల్లా యంత్రాంగం సమన్వయ చర్యలతో ప్రాణనష్టాన్ని తగ్గించగలుగుతుందని చెప్పారు. ఎండలపై మరింత సమాచారం కోసం విపత్తుల సంస్థ టోల్ ఫ్రీ నంబర్లు: 112, 1070, 18004250101లను సంప్రదించాలని సూచించారు.

## రాజీనామా దిశగా నితీశ్ కుమార్.. రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశం



**పట్నా, మార్చి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బిహార్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోనున్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశాలున్నాయని, అలాగే నితీశ్ తనయుడు నిషాంత్ కుమార్ బిహార్ ఉప ముఖ్యమంత్రి అవుతారని ప్రచారం జరుగుతోంది. తద్వారా నితీశ్ కుమార్ స్థానంలో బీజేపీ తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిగా నియమించే అవకాశం ఉందని చెబుతున్నారు.

కాగా, నిషాంత్ కుమార్‌ను రాజ్యసభకు నామినేట్ చేయవచ్చనే ప్రచారం కూడా ఇంతకుముందు జరిగింది. అయితే ఇంతవరకూ ఆయన అభ్యర్థిత్వానికి సంబంధించి ఎలాంటి డాక్యుమెంట్లు సిద్ధం కాలేదు. నిషాంత్ కుమార్ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి అడుగుపెట్టడం ఖాయమని మాత్రం జేడీయూ వర్గాలు చెబుతున్నాయి. బిహార్‌లో 5 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. జేడీయూ రెండు స్థానాలకు గెలుచుకునే అవకాశం ఉంది. జేడీయూ శాసనసభా పక్షం కూడా గురువారం నాడు సమావేశమవుతోంది. ఈ సమావేశంలో కేంద్రంలో నితీశ్ ప్రధాన పాత్ర పోషించడానికి అంగీకరించే విషయంపై చర్చ జరగవచ్చని తెలుస్తోంది.

ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200 సీట్లకు పైగా స్థానాలను గెలుచుకుని విజయకేతనం ఎగురవేసింది. బీజేపీ 89 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలిచింది. మిత్రపక్షమైన జేడీయూ 85 స్థానాలతో రెండో స్థానంలోనూ, లోక్‌జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) 19 స్థానాలతో మూడో స్థానంలోనూ నిలిచాయి.


## ఇరాన్ యుద్ధవిమానాన్ని కూల్చేసిన ఇజ్రాయెల్ ఎఫ్-35 ఫైటర్ జెట్



**టెహ్రాన్:, మార్చి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై వైమానికి దాడులతో ఇజ్రాయెల్ బుధవారంనాడు భీకరంగా విరుచుకుపడింది. ఇరాన్‌కు చెందిన యాక్-130 130) యుద్ధ విమానాన్ని టెహ్రాన్ గగనతంలో ఇజ్రాయెల్ అడ్వాన్స్‌డ్ ఎఫ్-35 35) యుద్ధవిమానం కూల్చేసింది. ఎఫ్-35 ఫైటర్ జెట్ ఒక మానవ సహిత శత్రు విమానాన్ని గగనతంలో కూల్చివేయడం ఇదే తొలిసారని ఇజ్రాయెల్ రక్షణ దళం తెలిపింది.

ఇజ్రాయెల్ ఎఫ్-35 స్పెషల్ వెర్షన్ యుద్ధ విమానాన్ని అమెరికా డిఫెన్స్ కంపెనీ లాక్‌హీడ్ మార్టిన్ నిర్మించింది. ప్రపంచంలోని అత్యంత అడ్వాన్స్‌డ్ యుద్ధవిమానాల్లో ఇది ఒకటిగా చెబుతారు. రాడార్‌లు కనిపెట్టడానికి వీలులేని విధంగా ప్రత్యేక ఫీచర్స్‌తో దీన్ని రూపొందించారు.

## వైసీపీ ఆరోపణలపై మంత్రి లోకేశ్ ధీటుగా సమాధానం



**అమరావతి, మార్చి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ శాసనమండలిలో తిరుమల లడ్డూ కల్తీపై చర్చ సందర్భంగా వైసీపీ సభ్యులపై మంత్రి నారా లోకేశ్ విమర్శలు గుప్పించారు. వైసీపీ సభ్యులు చేసిన ఆరోపణలపై మంత్రి ధీటుగా సమాధానం ఇచ్చారు. 'గత పది సంవత్సరాలుగా మేము ప్రతి ఏటా మార్చి 21న మా బాబు పుట్టినరోజు సందర్భంగా తిరుమలలో అన్నదానం చేస్తాం. వైసీపీ సభ్యులు లడ్డూలో కల్తీ జరిగిందా లేదా అనే ప్రశ్న తప్ప మిగిలిన అన్నీ మాట్లాడుతున్నారు' అంటూ వ్యాఖ్యలు చేశారు. కల్తీ జరిగిందని సిట్ రిపోర్టులో స్పష్టంగా ఉందని.. వైవీ సుబ్బారెడ్డి కూడా దాన్ని ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. మార్కెట్లో నెయ్యి రేటు పెరిగింది.. మీరు చేసినట్లే 300 రూపాయలకు కొనుగోలు చేసి.. నెయ్యిని కల్తీ చేసి సప్లై చేయమంటారా' అని మంత్రి ప్రశ్నించారు. కల్తీ జరగలేదని చెప్పేందుకు వైసీపీ సభ్యులు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. తమ కుటుంబానికి దేవుడిపై అపారమైన గౌరవం ఉందని తెలిపారు. దేవుడిపై నమ్మకం ఉందని డిక్లరేషన్‌పై జగన్ కనీసం సంతకం కూడా పెట్టలేదని విమర్శించారు. 'అసలు కల్తీ జరగలేదని చెబుతారా? దేవుడు మిమ్మల్ని వదలి పెట్టడు' అంటూ మంత్రి లోకేశ్ హెచ్చరించారు.




### శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై సబ్‌మెరైన్ దాడి..

## 101మంది గల్లంతు

**కొలంబో, మార్చి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది. ఈ దాడిలో 101 మంది గల్లంతయ్యారు. మరో 78 మంది గాయపడినట్టు శ్రీలంక నేవీ, రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు బుధవారంనాడు తెలిపాయి. వీరిలో 32 మంది పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొన్నాయి.కాగా, 180 మందితో ఉన్న ఐఆర్ఐఎస్ దేనా నౌక మునిగిపోతున్నట్టు తమకు సమాచారం రావడంతో వెంటనే సహాయక సిబ్బందిని రంగంలోకి దించినట్టు విదేశాంగ మంత్రి విజిత హెరాథ్ తెలిపారు. నౌక వేగంగా మునిగిపోతున్న సమయంలో 32 మందిని సిబ్బంది రక్షించారు. గాలె నగర సమీపంలో దక్షిణ తీరానికి కొద్ది దూరంలో ఈ దాడి జరిగింది. క్షతగాత్రులను గాలెలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సబ్‌మెరైన్‌తో దాడి జరిపిందెవరనేది వెంటనే వెల్లడి కాలేదు. ఐఆర్ఐఎస్ దేనా నౌక విశాఖపట్నంలో జరిగిన నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది.

## కూటమి ప్రభుత్వంపై షర్మిల తీవ్ర ఆరోపణలు



**మార్చి 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. కూలీలకు పని దినాల పెంపులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. వైఎస్సార్ హయాంలో 1.10 కోట్ల జాబ్ కార్డులు ఉండేవని, ప్రస్తుతం 65 లక్షలు మాత్రమే ఉన్నాయని, భారీగా కార్డుల కోత పెడుతున్నారని ఆరోపించారు. గత ఏడాదిలోనే 18.5 లక్షల జాబ్ కార్డులను తొలగించారని, మన్రేగా చట్టం ప్రకారం వంద రోజుల పని ఉండేదని, కానీ ఇప్పుడు 52 రోజులు కూడా ఇవ్వడం లేదని, వంద రోజులు కూడా పని ఇవ్వలేని వారు 125 రోజులు పని ఇస్తామని అంటే నమ్మగలమా అని ప్రశ్నించారు.


# సినిమా



## హీరోయిన్, పాటల్లేవు.. కట్ చేస్తే..

సూపర్ స్టార్ కృష్ణ నటించిన ఈనాడు చిత్రం మలయాళ చిత్రానికి రీమేక్‌గా రూపొందింది. ఈ చిత్రం గురించి పరుచూరి గోపాలకృష్ణ ఒక ఇంటర్వ్యూలో కీలక విషయాలు వెల్లడించారు. కృష్ణ మలయాళ ఒరిజినల్ చూసి, చిత్ర నిర్మాణం గురించి చర్చించారు. సినిమా చాలా బాగుందని చెప్పడమే కాకుండా, కృష్ణ ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. తొలుత కృష్ణ ఈ సినిమాలో హీరోగా శ్రీధర్‌ను లేదా మాదాల రంగారావును అనుకున్నారు. అయితే ఈ కథకు మీరే సరైన ఎంపిక అని రచయిత పరుచూరి గోపాలకృష్ణ సూచించారట. హీరోయిన్, పాటలు లేని ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారా అని కృష్ణ సందేహించినట్లు పరుచూరి తెలిపారు.

అల్లూరి సీతారామరాజు తన వందవ సినిమా ఎలా చరిత్ర సృష్టించిందో, 200వ చిత్రంగా ఈనాడు కూడా అదేవిధంగా నిలవాలని కృష్ణ ఆకాంక్షించారు. స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు, తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా మార్చారు. ముఖ్యంగా ఒరిజినల్ వెర్షన్‌లో లేని కొన్ని ఫ్యామిలీ సీన్స్‌ను కథలోకి జోడించారు. ఈ మార్పులతో కూడిన స్క్రిప్ట్, రాసిన ప్రతి డైలాగ్ కృష్ణకు ఎంతగానో నచ్చాయి. తన 100వ సినిమా అల్లూరి సీతారామరాజు ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో, అదేవిధంగా తన 200వ సినిమా ఈనాడు కూడా చరిత్రలో నిలిచిపోవాలని కృష్ణ ఆకాంక్షించారు. ఆయన ఆకాంక్షించినట్టే, ఈనాడు అసాధారణ విజయం సాధించింది. రాజకీయ నేపథ్యంలో సాగే ఈ చిత్రం కృష్ణ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. ముఖ్యంగా క్లైమాక్స్ సీన్‌లో కృష్ణ ఉద్వేగభరితమైన నటనకు బెజవాడ థియేటర్లు హోరెత్తిపోయాయని పరుచూరి గోపాలకృష్ణ గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రం కేవలం కమర్షియల్‌గానే కాకుండా, కృష్ణ నటనకు విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇది తెలుగు సినిమా చరిత్రలో ఒక అరుదైన, సంచలనాత్మక విజయంగా నమోదైంది.





## వేసవిలో రోజూ ఈ జ్యూస్ తాగారంటే..

బత్తాయి పండ్లు అంటే మీకు ఇష్టమా? తప్పకుండా ఇవి తెలుసుకోవాల్సిందే. నిజానికి బత్తాయి పండ్లతో తయారుచేసిన రసాన్ని తాగడం శరీరానికి ఎంతో మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ రసంలో ఉండే అద్భుతమైన గుణాలు డిహైడ్రేషన్ సమస్యల నుంచి విముక్తి కలిగించేందుకు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా ఈ రసంలో విటమిన్ సితో పాటు ఎన్నో రకాల విటమిన్లు లభిస్తాయి. ఇది జీర్ణ క్రియను మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. స్వీట్ లైమ్‌లో సహజ చక్కెరలు, గ్లూకోజ్, ఫ్రక్టోజ్ ఉంటాయి. ఇవి శరీరానికి వెంటనే శక్తిని అందిస్తాయి. ఎండలో బయట తిరిగి వచ్చినప్పుడు ఒక గ్లాస్ మోసంబి రసం తాగితే అలసట తగ్గి ఉత్సాహం వస్తుంది. విపరీతమైన ఎండల కారణంగా శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది.

మోసంబి రసం తాగడం వల్ల ఎలక్ట్రోలైట్స్ సమతుల్యం మెరుగుపడుతుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచి హీట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా మలబద్ధకంతో పాటు అజీర్తి వంటి సమస్యలతో బాధపడేవారు రోజు ఉదయాన్నే బత్తాయి పండ్ల రసాన్ని తాగాల్సి ఉంటుంది. ఈ రసాన్ని తాగడం వల్ల అలసట వంటి సమస్యలు కూడా పూర్తిగా దూరమవుతాయి. అలాగే ఇందులో ఉండే అద్భుతమైన గుణాలు చర్మాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడతాయి.

స్వీట్ లైమ్‌లో విటమిన్ జ అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవిలో వచ్చే జలుబు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. అలాగే చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో కూడా ఇది ఉపయోగపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆహారం తిన్న తర్వాత ఒక గ్లాస్ రసం తీసుకుంటే అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. కడుపు శుభ్రంగా ఉండేందుకు ఇది సహజ మార్గం. వేసవిలో చర్మం మసకబారడం, ట్యానింగ్ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. విటమిన్ జ, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి కాంతిని పెంచుతాయి. క్రమం తప్పకుండా మోసంబి రసం తాగడం వల్ల చర్మానికి సహజ కాంతి వస్తుందిస్వీట్ లైమ్ జ్యూస్‌లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. చక్కెర లేకుండా తీసుకుంటే బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది. డైట్‌లో ఉన్నవారికి ఇది మంచి ఆప్షన్. సమ్మర్‌లో కూల్ డ్రింక్స్‌కు బదులుగా సహజమైన స్వీట్ లైమ్ జ్యూస్ తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. శరీరానికి తేమను అందించడంతో పాటు, శక్తి, రోగనిరోధక శక్తి, చర్మ కాంతివంతంగా ఉంచడంలో ప్రయోజనాలను అందిస్తుంది. అయితే చక్కెర ఎక్కువగా కలపకుండా, తాజాగా తయారుచేసిన జ్యూస్ తాగడం ఉత్తమం.



## వాత, పిత్త దోషాలకు పవర్‌ఫుల్ ఛూమంత్రం..

వాము (ూాయిఝుఅఅ)లో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు దాగున్నాయి.. ఇది వాస్తవానికి మన వంటింటిలో సర్వసాధారణంగా కనిపించే ఒక మసాలా దినుసు.. వాము, అనేక ఆరోగ్య ప్రయోజనాలకు నిలయం. దీనిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో జరిగే మార్పులు ఆశ్చర్యకరంగా ఉంటాయి. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం.. వాము "వాతపిత నాశకారి". అంటే ఇది శరీరంలోని వాత, పిత్త దోషాలను సమతుల్యం చేస్తుంది. వాతం అంటే గ్యాస్ సమస్యలు, పిత్తం అంటే ఎసిడిటీ.. ఈ రెండు సమస్యలను వాము సమర్థవంతంగా తగ్గించగలదు. ఈ సమస్యలు ఉన్నవారు వాము నీటిని తీసుకోవడం ఉత్తమం.. ఇది.. జీర్ణక్రియను మెరుగుపరచడం, గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగితే జలుబు, దగ్గు, బరువు తగ్గడం, రోగనిరోధక శక్తి పెంచడంలో సహాయపడుతుంది. ఇది మెరుగైన జీవక్రియ, గుండె ఆరోగ్యం, డెటాక్సిఫికేషన్‌కు కూడా దోహదపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

వాత దోషం, దాని ప్రభావాలు:

శరీరంలో వాతం (గ్యాస్) అధికమైనప్పుడు, అది కడుపులో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ గ్యాస్ శరీరంలోని బలహీనమైన అవయవాలపై ప్రభావం చూపుతుంది, నొప్పిని కలిగిస్తుంది. ముఖ్యంగా, దెబ్బతిన్న లేదా నొప్పి ఉన్న భాగాలలో గ్యాస్ పేరుకుపోయి నొప్పిని తీవ్రతరం చేస్తుంది. వాము గ్యాస్‌ను తగ్గించడం ద్వారా ఈ రకమైన నొప్పుల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.

పిత్త దోషం, దాని ప్రభావాలు:ఎసిడిటీ (పిత్త దోషం) కూడా అనేక ఆరోగ్య సమస్యలకు మూలం. గొంతులో మంట, కడుపు నొప్పి, అజీర్ణం, నులిపురుగులు, మధుమేహం, అధిక రక్తపోటు వంటి 80% అనారోగ్యాలు ఎసిడిటీతో ముడిపడి ఉన్నాయని ఆయుర్వేదం చెబుతుంది. వాము ఎసిడిటీని తగ్గించడం ద్వారా ఈ సమస్యలన్నింటినీ నియంత్రించడంలో సహాయపడుతుంది. అసిడిటీ తగ్గినప్పుడు, హార్ట్ ఎటాక్, అధిక రక్తపోటు వంటి తీవ్రమైన సమస్యల ప్రమాదం కూడా తగ్గుతుంది.

వామును ఎలా తీసుకోవాలి? వామును నీటిలో, పాలలో, కొద్దిగా ఉప్పుతో కలిపి, కూరలలో, మజ్జిగలో -- ఇలా అనేక విధాలుగా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. అయితే, అత్యంత ప్రభావవంతమైన పద్ధతి రాత్రిపూట వాము నీటిని తయారుచేసి ఉదయాన్నే తాగడం.. ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ వాము వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే నిద్రలేవగానే, బ్రష్ చేయకుండానే, ఆ నీటిని తాగి, నానబెట్టిన వాము గింజలను నమిలి మింగాలి. వాము నీటి అద్భుత ప్రయోజనాలు: బరువు తగ్గుదల: ఈ పద్ధతిని క్రమం తప్పకుండా పాటిస్తే, అనవసరమైన పొట్ట కొవ్వు (బెల్లీ ఫ్యాట్), బరువు తగ్గుతుంది.

## వన్డే ప్రపంచ కప్ 2027:

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026 ముగిసిన తర్వాత బీసీసీఐ తన దృష్టిని మొత్తం 2027లో జరగనున్న వన్డే ప్రపంచ కప్ వైపు మళ్లించనుంది. టీమిండియా వెటరన్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికి వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న విషయం తెలిసిందే. రానున్న వన్డే వరల్డ్ కప్ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ వీరిద్దరి కోసం ఓ కీలక ప్రణాళిక సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి.ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో టీమిండియా న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది. షెడ్యూల్ ప్రకారం అక్కడ ఐదు టీ20లు, రెండు వన్డేలు, రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే టీ20 సిరీస్‌ను తగ్గించి.. వన్డే సిరీస్‌లో అదనంగా రెండు మ్యాచ్‌లు పెంచే అవకాశం ఉన్నట్లు సమాచారం. వన్డే ప్రపంచ కప్ సమీపిస్తోన్న తరుణంలో రోహిత్, విరాట్ కోసం బీసీసీఐ ఈ మార్పు చేయనుందని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

ఈ ఆలోచన ఎవరిదంటే..

ఈ ప్రతిపాదనను న్యూజిలాండ్ క్రికెట్ బోర్డ్ బీసీసీఐకి పంపినట్లు తెలుస్తోంది. వన్డే మ్యాచ్‌లు పెరిగితే రోహిత్, విరాట్ లాంటి స్టార్ ప్లేయర్లు ఎక్కువగా మైదానంలో ఉండే అవకాశం ఉంటుంది. దీంతో టీవీ రేటింగ్స్, స్పాన్సర్ల ఆదాయం కూడా పెరుగుతుందని న్యూజిలాండ్ భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా త్వరలోనే కొత్త షెడ్యూల్‌ను ఖరారు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ఏడాది టీమిండియా.. జూన్‌లో అఫ్గానిస్తాన్, జులైలో ఇంగ్లండ్, ఆ తర్వాత వెస్టిండీస్, ఏడాది చివరిలో శ్రీలంక జట్లతో వన్డే సిరీస్‌లు ఆడనుంది. సిరీస్‌లన్నీ వరల్డ్ కప్‌నకు సన్నాహకంగా ఉపయోగపడనున్నాయి.




## వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధాన నంబర్‌వన్

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో భారత మహిళా జట్టు స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన అగ్రస్థానానికి దూసుకువచ్చారు. దుబాయ్‌లో మంగళవారం ఈ ర్యాంకులను విడుదల చేశారు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో ఆమె రాణించడంతో 790 రేటింగ్ పాయింట్లతో నంబర్‌వన్ స్థానాన్ని ఆమె కైవసం చేసుకున్నారు. దీంతో దక్షిణాఫ్రికా బ్యాటర్ లారా వోల్‌వార్ట్ రెండో స్థానానికి పడిపోయారు. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 9వ స్థానంలో, జెమీమా రోడ్రిగ్స్ 12వ స్థానంలో ఉన్నారు. బౌలింగ్‌లో దీప్తి శర్మ 10వ స్థానంలో నిలవగా, ఆల్‌రౌండర్ల జాబితాలోనూ ఆమె పదో స్థానంలో ఉంది.



## నేడు ఇంగ్లండ్‌తో తలపడనున్న భారత్ క్రికెట్ టీం

టీ20 ప్రపంచకప్ 2026లో అసలు సిసలైన పోరుకు రంగం సిద్ధమైంది. రేపు ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరగనున్న రెండో సెమీఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, రెండుసార్లు విజేత అయిన ఇంగ్లండ్‌తో తలపడనుంది. క్రికెట్‌లోని ఈ చిరకాల ప్రత్యర్థులు టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో వరుసగా మూడోసారి అమీతుమీ తేల్చుకోనుండటంతో ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.గత రెండు టోర్నీల చరిత్రను పరిశీలిస్తే ఈ మ్యాచ్ ప్రాధాన్యత మరింత పెరుగుతుంది. 2022, 2024 ప్రపంచకప్‌లలో భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగిన సెమీఫైనల్‌లో గెలిచిన జట్టే చివరికి ట్రోఫీని ముద్దాడింది. ఈ నేపథ్యంలో ఈసారి కూడా అదే సెంటిమెంట్ పునరావృతం అవుతుందా? అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.